# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
**(UGC - AUTONOMOUS)**

## Report on
## A Two-day Workshop on
## Analytical and Quantitative Aptitude
Organized by Department of Computer Science & Engineering

**04 - 05 January 2019**





***Submitted by: Dr. V. Arun, Senior Assistant Professor, Department of Computer Science & Engineering***

Participants:
II Year B.Tech – Computer Science & Engineering  Students – MITS

The Department of Computer Science & Engineering organized a seminar on ‘Analytical and Quantitative Aptitude’ to B.Tech- II Year II semester students on 4 and 5  January 2019 with a motto of enriching the students’ knowledge in problem solving and quantitative ability.

Analytical and quantitative aptitude tests are conducted by companies as part of the recruitment process to assess the candidate's decision-making abilities, time management skills, reasoning abilities, crisis management skills and so on.

By learning this, students get the benefit of being trained extensively in the following areas:

Problem Solving
Quantitative Ability
Logical and Analytical Reasoning
Data Interpretation
Data Sufficiency

**Inauguration:** The inaugural session started at 10 AM in the CSE seminar hall. Dr.V.Arun invited Mr.Abhinay I Irala, Training and Placement, Dr. K.Saravanan, Professor, Computer Science & Engineering,  Dr.Ch.Rama Prasada Rao, Professor and Dean – Industry Institute Interaction Cell, Mr. Lion B. Divakar Murthy and Ms. E. Meena Kumari, trainer from Bangalore onto the dais.

Mr. Abhinay I Irala, Training and Placement, addressed the students and motivated them to use this opportunity. He thanked the organizers for organizing this training.

Dr. K.Saravanan was requested to address the gathering. He addressed the students and explained the importance of analytical and quantitative aptitude. He requested the students to learn perfectly in order to get a job or to achieve success.

Later, Dr. Ch.Rama Prasada Rao, emphasized that the students must utilize the opportunities provided by the management and the faculty in bringing eminent personalities for lectures and talks, which will help them to make their basics strong and gain more knowledge on the core subjects. He motivated all the students to actively participate in the workshop and gain the maximum knowledge.

Ms. E. Meena Kumari gave a brief introduction to analytical and quantitative aptitude and the topics students are going to be trained in the session.

# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
**(UGC - AUTONOMOUS)**

**Press Release**

## ఇంజినీరింగ్ నైపుణ్యత పెరగాలి

**కురబలకోట, న్యూస్‌టుడే:** ఇంజినీరింగ్ అభ్యర్థుల్లో నైపుణ్యత పెరగాలని దీప స్టడీ సర్కిల్ (బెంగళూరు) సీనియర్ శిక్షకురాలు మీనా కుమారి పేర్కొన్నారు. మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు రెండురోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. 'అనలిటికల్ అండ్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్' అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి మీనాకుమారి రిసోర్సు పర్సన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో పోటీ పెరుగుతోందన్నారు. ముఖ్యంగా సాంకేతిక రంగంలో మరింత మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో విద్యార్థుల్లో నైపుణ్యత పెరగాలన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు ఉన్నత చదువులు, ప్రాంగణ నియామకాలపై దృష్టి సారించాలన్నారు. ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు సాధించాలంటే నైపుణ్యత, కమ్యూనికేషన్ స్కిల్స్, రాతపరీక్షలో ప్రతిభ, బాడీలాంగ్వేజ్, ఆప్టిట్యూడ్ వంటివాటిపై పట్టు సాధించాలన్నారు. అన్నిరంగాల్లో ప్రతిభ కనబరచిన వ్యక్తులకే అవకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మీనాకుమారి

## భవిష్యత్‌ను మార్చేది రాత పరీక్షలే



సమావేశంలో మాట్లాడుతున్న మీనా కుమారి

**కురబలకోట:** విద్యార్థుల భవిష్యత్‌ను మార్చేది రాత పరీక్షలేనని బెంగళూరుకు చెందిన దీప స్టడీ సర్కిల్ రీసోర్సు పర్సన్ మీనాకుమారి అన్నారు. మండలంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం క్యాంపస్ సెలక్షన్లు, ఉన్నత చదువులపై జరిగిన సదస్సులో ఆమె మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు ప్లేస్‌మెంట్స్, ఉన్నత చదువులపై దృష్టి సారించాలన్నారు. రాత పరీక్షలలో ప్రతిభ సాధిస్తే కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చునన్నారు.

సాక్షి Sat, 05 January 2019
https://epaper.sakshi.com/c/354

## విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రిసోర్సుసర్సన్ మీనాకుమారి

కురబలకోట, జనవరి 4: విద్యార్థులు నైపుణ్యాలు ప్రదర్శించాలని రిసోర్సు పర్సన్ మీనాకుమారి పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలో మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 'అనలిటికల్ అండ్ క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్' అనే అంశంపై రెండు రోజుల పాటు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో క్యాంపస్ ఎంపికలు, ఉన్నత చదువులకు రాత పరీక్ష మూలమన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ ప్రశ్నలకు సులభంగా జవాబులు రాయడానికి కావాల్సిన యోగిక్‌మాత్స్ షార్ట్‌కట్ మెథడ్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యువరాజ్, డీన్ రాంప్రసాద్‌రావు, కో-ఆర్డినేటర్ అరుణ్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 05 January 2019
https://epaper.andhrajyothy.com/c/35484

## అనలిటికల్ అండ్ క్వాంటిటేటివ్‌పై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న రిసోర్స్ పర్సన్

**ప్రజాశక్తి-మదనపల్లి అర్బన్ :** స్థానిక అంగళ్ళు సమీపంలో గల మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు "అనలిటికల్ అండ్ క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ అను అంశంపై రెండు రోజుల పాటు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా బెంగుళూరుకి చెందిన దీప స్టడీసర్కిల్‌కు చెందిన మీనాకుమారి, సీనియర్ ట్రైనర్ మరియు లయన్ బి దివాకర్ మూర్తి, ప్రోగ్రాం డైరెక్టర్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా మీనా కుమారి మాట్లాడుతూ ప్రస్తుతం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌పై మరియు ఉన్నత చదువులపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ పోటీ ప్రపంచంలో ప్రాంగణ ఎంపికలలో మరియు ఉన్నత చదువులకు రాతపరీక్ష చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, డీన్ డాక్టర్ రామ ప్రసాద్ రావు, ఈవెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్, ట్రైనింగ్ ఆఫీసర్ అభినయ్ ఐరాల మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి Sat, 05 January 2019
epaper.prajasakti.com/c/35484746

## ప్రాంగణ ఎంపికల్లో యోగిక్ మ్యాథ్స్, షార్ట్‌కట్స్ మెథడ్స్ కీలకం

కురబలకోట, జనవరి 4 ప్రభాతవార్త : ప్రాంగణ ఎంపికల్లో యోగిక్‌మ్యాథ్స్, షార్ట్‌కట్స్ మెథడ్స్ కీలకమని బెంగుళూరుకు చెందిన దీపా స్టడీ సర్కిల్ ప్రతినిధి మీనాకుమారి అన్నారు. శుక్రవారం మిట్స్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అనాలికల్ అండ్ క్యాంపుటేటూవ్ అప్టిట్యూడ్ అనే అంశంపై రెండు రోజులు పాటు అవగాహన సదస్సు నిర్వహించారు. రీసోర్స్ సర్సన్‌గా పాల్గొన్న మీనా కుమారి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు క్యాంపస్, ప్లేస్‌మెంట్స్ ఉన్నత చదువులపై దృష్టి సారించాలన్నారు. ప్రాంగణ ఎంపికలు, ఉన్నత చదువులతో రాత పరీక్ష కీలకం అన్నారు. ఈపరీక్షల్లో ప్రతిభ చాటేందుకు కావాల్సిన పాఠ్యాంశాలపై ఆమె తీసుకోవాల్సిన మెలుకువలు గురించి వివరించారు. కమ్యూనికేషన్ స్కిల్స్‌పై సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ సర్సన్స్ దివాకర్‌మూర్తి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, డీన్ డాక్టర్ రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.




వార్త Sat, 05 January 2019
epaper.vaartha.com/c/35485013